Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# 28 నుంచి మరో 2 గ్యారెంటీలు



- 'చేయూత' పింఛను 4 వేలకు పెంపు.. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పంపిణీకి శ్రీకారం
- కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమలు.. 2 గ్యారెంటీలు 28 నుంచేనన్న మంత్రులు
- కాంగ్రెస్ పీఏసీ భేటీలోనూ నిర్ణయం.. పింఛను పెంపుతో ఏటా 11వేల కోట్ల అదనపు భారం
- ఆరు సిలిండర్లకు రాయితీ వర్తింపజేస్తే.. రూ.2,225 కోట్లు

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల హామీ మేరకు ఆరు గ్యారెంటీల అమలును చకచకా చేపడుతోంది. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవమైన ఈ నెల 28 నుంచి మరో రెండు పథకాలను ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు గ్యారెంటీల అమలు ఉంటుందని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం సోమవారం జిల్లాల్లో చెప్పారు. మరోవైపు గాంధీభవన్‌లో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలోనూ ఆరు గ్యారెంటీలపై చర్చ జరిగింది. పార్టీ వ్యవస్థాపక దినమైన

మిగతా 3లో

# 78 మంది ఎంపీల సస్పెన్షన్



- మొత్తం 92 మంది విపక్ష సభ్యులపై వేటు
- పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై
- హోం మంత్రి ప్రకటన కోరడమే కారణం
- గందరగోళం మధ్యనే పలు బిల్లుల ప్రవేశం
- కేంద్రం నియంత్రణలోకి టెలికం ఆపరేటర్లు
- అత్యవసర పరిస్థితుల్లో సర్కారు చేతుల్లోకి..
- శాటిలైట్ సేవలు కూడా చట్టం పరిధిలోకి
- అనధికారిక ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరం
- లోక్‌సభలో టెలికమ్యూనికేషన్స్ బిల్లు

**యదార్థవాది,న్యూఢిల్లీ, 18 డిసెంబర్:** పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు పార్లమెంట్ ఉభయ సభల్లో 78 మంది ఎంపీలపై సోమవారం సస్పెన్షన్ వేటు పడింది. లోక్‌సభలో 30 మంది సభ్యులను ఈ సెషన్‌లో మిగిలిన రోజులకు.. ముగ్గురిని సభా హక్కుల కమిటీ ఇవేదిక సమర్పించేంతవరకూ సస్పెండ్ చేశారు. రాజ్యసభలో 35 మందిని సెషన్‌లో మిగిలిన రోజులకు.. 11 మందిని సభా హక్కుల కమిటీ నివేదిక సమర్పించేంతవరకూ సస్పెండ్ చేశారు. ఇదే అంశంపై గత వారం సస్పెండైన 14 మందితో కలిపి.. ఈ సెషన్‌లో మొత్తం 92 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసినట్లయింది. పార్లమెంట్ చరిత్రలో ఒక సెషన్‌లో ఇంతమందిని సస్పెండ్ చేయడం ఇదే మొదటిసారి. లోక్‌సభ నుంచి సస్పెండైన ఎంపీల్లో కాంగ్రెస్ సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధురి, డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్, తృణమూల్ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ, కాకోలీ ఘోష్ దస్తీదార్, సౌగత్ రాయ్, శతాబ్ది రాయ్, డీఎంకేసభ్యులు ఎ.రాజా, దయానిధి మారన్ తదితరులున్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు జైరాం రమేశ్, రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా, డీఎంకే ఎంపీలు కనిమొళి, ఆర్జేడీ సభ్యుడు మనోజ్ కుమార్ ఝా తదితరులున్నారు. 1989లో రాజీవ్ గాంధీ హయాంలో 63 మందిని సస్పెండ్ చేశారు. అప్పట్లో.. వారంలో మిగిలిన మూడు రోజులకే సస్పెన్షన్ వర్తింపజేయగా, ఇప్పుడు సెషన్ నుంచే సస్పెండ్ చేశారు.

**నినాదాల హోరు..**

సోమవారం పార్లమెంట్

మిగతా 2లో

# ఆరుగురి హత్య!

- ఆస్తి కోసం మిత్రుడి కుటుంబాన్నే కడతేర్చిన దుర్మార్గుడు
- రెండు ఇళ్లు, రూ.10 లక్షల అప్పు వివాదమే కారణం
- పక్కా పథకం ప్రకారం 15 రోజుల్లో దారుణాలు
- నేరం బయటపడకుండా ఒక్కోచోట ఒక్కొక్కరి హత్య
- నిందితుడికి అతడి సోదరుడు సహా ముగ్గురి సహకారం
- మృతులు.. ఇంటిపెద్ద, భార్య, కవలలు, ఇద్దరు చెల్లెళ్లు
- ఆచూకీ లేని ఇంటిపెద్ద తల్లి.. ఆమెనూ చంపేశాడా?
- నిజామాబాద్ జిల్లాలో ఘోరం.. అదుపులో నలుగురు





**యదార్థవాది, కామారెడ్డి, 18 డిసెంబర్ :** ప్రాణ స్నేహితుడే దారుణానికి ఒడిగట్టాడు. స్నేహితుడిని, ఆయన భార్యను, వారి కవల పిల్లలను, స్నేహితుడి ఇద్దరు చెల్లెళ్లను.. మొత్తంగా ఆరుగురిని దారుణంగా హత్య చేశాడు. తొలుత స్నేహితుడిని నమ్మించి బయటకు తీసుకెళ్లి

మిగతా 3లో

# శీతాకాల విడిదికి రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం
- నేడు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సందర్శన



**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేశారు. సోమవారం రాత్రి 7 గంటలకు రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ధనసరి అనసూయ, సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బేగంపేట నుంచి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. ఐదు రోజులపాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ము బస చేయ

మిగతా 2లో

# రామప్పను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

మంత్రి దనసరి అనసూయ సీతక్క



**యదార్థవాది, ములుగు, 18 డిసెంబర్ :** పంచాయితీ రాజ్ & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు కుటుంబ సమేతంగా శ్రీ రామప్ప రామలింగేశ్వర దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత సీతక్క మాట్లాడుతూ ఇటీవలే కాలం లో రామప్పకు ప్రపంచ వారసత్వ గుర్తింపు రావడం జరిగిందని కాకతీయులు నిర్మించిన రామప్ప ఈనాటికీ చెక్కు చెదరకుండా

మిగతా 5లో

# పర్యావరణ పరిరక్షణ భావజాలం అందరిలో పెరగాలి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**యదార్థవాది,హైదరాబాద్, 18 డిసెంబర్ :** మానవ తప్పిదాలతో సమాజం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందని, భావితరాల

మిగతా 4లో

# ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బస్సులు నడపాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- ఆర్టీసీ బస్సు సర్వీసులపై సమీక్షించిన మంత్రి శ్రీధర్ బాబు



**యదార్థవాది, మంథని, 18 డిసెంబర్ :** ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా బస్సు సర్వీసులు నడపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుచరిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్

మిగతా 3లో

# ధరణిని ప్రక్షాళన చేస్తాం: మంత్రి పొంగులేటి

**యదార్థవాది, ఖమ్మం, 18 డిసెంబర్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను లోపాలను బయట పెడతాం. ఆనాటి ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారు అనేది అధికారుల నుండి అడిగి తెలుసుకున్నాను. ఈ 6 పథకాలు ఇంటింటికి చేరుతాయని నమ్మి ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ను గెలిపించారు. గత ప్రభుత్వం లో చెందిన తప్పులకు ఏ అధికారులు ఎవరు బాధ్యులో తెలుసుకుంటాం. దానికి బాధ్యులైన అధికారులు మీద తీసుకునే చర్యలు తప్పవు. స్వేచ్ఛగా ఉండే ఫ్రెండ్లీ ప్రభుత్వం ఇది. చిత్త శుద్ధితో పనిచేసే అధికారులను కీ పోజిషన్ లో ఉంచుతామని అన్నారు.

గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు అధికారుల మీద రుద్దారు.

కక్ష్య సాధింపు చర్యలు ఏ అధికారుల మీద ఉండవు. ఎవరు ప్రభుత్వ ఆస్తులు కొల్ల గొట్టారో వాటిని సమీక్షించాం. అధికారం ఉంది అని బినామీ కాంట్రాక్ట్ లకు ఇస్తే వాటిని సరి చేసుకోమని అధికారులకు చెప్పడం

మిగతా 6లో



# పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. త్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన టీఎస్ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన 3 ఫైళ్లపై సంతకం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం 3వ త్రైమాసికానికి బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం 212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలు పై, 2023-24 ఆర్థిక సంవత్సరం 3వ త్రైమాసికానికి గాను 162.50 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ మరొక ఫైలుపై, శ్రీమతి. రాజ్య లక్ష్మి, చి/నీ దివంగత ఒ. పాండు బాబు, హెడ్ ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్‌కి ఒక

మిగతా 4లో



అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఒకేసారి ఇరువర్గాలు ఒకే చోట కలిస్తే గొడవ జరగొచ్చని గువ్వల బాలరాజు ను పోలీసులు అడ్డుకున్నారు.

## ఆరుగురిని హత్యచేసిన నరహంతకుడు..

**యదార్థవాది, నిజామాబాద్, 18 డిసెంబర్ :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సంచలన ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దారుణ హత్యకు గురయ్యారు. వారం వ్యవధిలోనే ఒక్కొక్కరిని నిందితుడు హతమార్చారు. సదాశివ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాక్లూర్‌కు చెందిన ప్రసాద్ కుటుంబం గతంలో ఆ గ్రామాన్ని వదిలేసి మాచారెడ్డికి వెళ్ళిపోయి స్థిరపడింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రసాద్‌కు మాక్లూర్‌లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడు ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తీరా లోన్ రాకపోగా ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్‌ను ప్రసాద్ ఒత్తిడి చేశాడు. ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. పథకం ప్రకారం ప్రసాద్‌ను బయటకు తీసుకెళ్ళి నిజామాబాద్ ? కామారెడ్డి జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో హత్య చేశాడు. మరుసటి రోజు ప్రసాద్ ఇంటికి వెళ్ళి మీ భర్తను పోలీసులు అరెస్టు చేశారని నమ్మించి ఆమెను బయటకు తీసుకెళ్ళాడు. ఆమెను కూడా హతమార్చి బాసర నదిలో వదిలేశాడు. ఆ తర్వాత ప్రసాద్ పెద్ద సోదరిని హత్య చేశాడు. ఇద్దరు పిల్లలను సోన్ బ్రిడ్జి సమీపంలో.. ప్రసాద్ చిన్న సోదరిని మాచారెడ్డి సమీపంలో హత్య చేసినట్లు సమాచారం. మాక్లూర్‌కు చెందిన నిందితుడు ప్రశాంత్ వయసు 20 ఏళ్లు. మొదటి మూడు హత్యలు ఒక్కడే చేశాడని.. మిగిలిన మూడు హత్యల్లో మరో ముగ్గురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హత్య కాబడిన వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఎక్కడా అదృశ్య కేసు నమోదు కాలేదు. నమ్మిన స్నేహితుడే నర హంతకుడిగా మారి కుటుంబాన్ని అంతమొందించటం కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## బీఆర్ఎస్ వలె పీఆర్సీ ఇవ్వాలి

**యదార్థవాది, కోరుట్ల, 18 డిసెంబర్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం వలెనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు,పెన్షనర్లకు 43 శాతం పీఆర్సీ ఇవ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కోరారు.సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పక్షోత్సావాలు(17 డిసెంబర్ 2023 నుండి 02 జనవరి 2024 )సందర్భంగా డిమాండ్ల దినం నిర్వహించారు.ఈ సందర్భంగా శివానందం మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సమస్యల సాధనకు రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తమకు అన్ని విధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని,ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తమకు అండగా ఉంటామని నిన్న జరిగిన జాతీయ పెన్షనర్స్ దినోత్సవం లో తెలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. పెన్షనర్లకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందించాలని,ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ జమ చేయాలని,పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 12 ఏళ్లకు పెంచాలని,వైద్య ఖర్చుల బిల్లులు,పెన్షనర్స్ సంబంధించిన బిల్లులు సత్వరం విడుదల చేయాలని,జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని తమ అసోసియేషన్ ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి నల్లాల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, రాములు, చిలుక గంగారాం, రాజయ్య,తుంబురు స్వామి, కోరుట్ల,మేడిపల్లి, కథలాపూర్,మండల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉపాధి కల్పించాలి...

**యదార్థవాది, కొలిమిగుండ్ల, 18 డిసెంబర్ :** కొలిమిగుండ్ల మండలంలోని వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వికలాంగుల సంఘం నాయకుడు మద్దిలేటి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని, పరిశ్రమలలో వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వికలాంగులను ఆదుకోవాలని, చట్టసభల్లో కూడా వికలాంగులకు అవకాశం కల్పించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ భావజాలం అందరిలో పెరగాలి

(మొదటి పేజీ తరువాయి భాగం)

మనుగడకోసం ప్రతి ఒక్కరూ విధిగా పర్యావరణ భావజాలాన్ని అలవర్చుకోవాలని కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి అన్నారు. బర్కత్ పురాలోని తన నివాసంలో ప్రముఖ పర్యావరణ పరిరక్షణ ఉద్యమ సంస్థ "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " ఆధ్వర్యంలో రూపుదాల్చిన 'ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ ' అనే మాసపత్రికను కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. పర్యావరణ భావజాలంతో ఒక ప్రత్యేక మాసపత్రికను తీసుకురావడం అభినందనీయమని ఈ సందర్భంగా పత్రిక సంపాదకులు, ఎన్విరాన్మెంట్... కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య ను కేంద్ర మంత్రి అభినందించారు. పర్యావరణాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రతి అంశం మీద తమ సంస్థ పోరాట పంథాలో ముందుకు సాగుతోందని, దాంతోపాటు పర్యావరణ స్పృహ జనంలో మరింత తీసుకు వచ్చేందుకు ఈ పత్రిక తీసుకు వస్తున్నామని ఈ సందర్భంగా రంగయ్య మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వాదులు, సీనియర్ పాత్రికేయులు సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

- అసలే పాత బస్సులు కావటంతో.. అదుపు తప్పే ప్రమాదం ఉందనే ఆందోళన
- రెండున్నర వేల కొత్త బస్సుల అవసరం ఉందన్న యంత్రాంగం



**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపుతోంది. నిత్యం 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ప్రయాణిసున్న వారిలో 90 శాతం మహిళలే అన్నది సుస్పష్టం. ఈ రూపంలో ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్టు లె క్కలు చెబుతున్నాయి. మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సు (ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్)ల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గుతుంది త ప్ప పెరగదు.కానీ ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయా న్ని ప్రభుత్వం రీయింబర్స్ చేయనున్నందున ఆ రూపంలో అదనపు ఆదాయం వచ్చి పడుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి నిత్యం రూ.13-14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో (సోమవారం కాకుండా) నిత్యం బస్సుల్లో 25-30 లక్షల మధ్య ప్రయాణించేవారు. ఇప్పుడది 43 లక్షలు దాటుతోంది. వెరసి.. ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం ప్రయాణికులు పెరిగనట్టు గుర్తించారు.

### జీరో టికెట్ జారీతో తేలిన లెక్క

సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే, సోమవారాల్లో ఆ సంఖ్య 34 లక్షల వరకు ఉంటుంది. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభమయ్యాక, గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్టు అధికారులు లెక్కలేశారు. అయితే, ఆరోజు వరకు మహిళలకు టికెట్ల జారీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. టికెట్లు జారీ చేస్తే, ఎంతమంది మహిళలు బస్సులెక్కారో కచ్చితంగా తెలుస్తుంది. మూడు రోజుల క్రితం జీరో టికెట్ల జారీ ప్రక్రియ మొదలుపెట్టారు.మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించారో ఆ టికెట్ల జారీతో తేలుతుంది. దానికి ఎంత చార్జీ చెల్లించాల్సి ఉంటుందో కూడా అందులో స్పష్టమవుతుంది. ఆర్టీసీ ఆ లెక్కలను ప్రతినెలా ప్రభుత్వానికి అందిస్తుంది. దాని ఆధారంగానే ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది. ఇప్పుడు జీరో టికెట్ల జారీ ప్రకారం 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో 43,12,033 మంది ప్రయాణించినట్లు తేలింది. వీరి ద్వారా రూ.1,826.49 కోట్ల ఆదాయం సమకూరింది (ప్రభుత్వం రీయింబర్స్ చేసే మొత్తంతో కలిపి)ఎనాలుగువేల బస్సులు పాతవే...

మహిళల సంఖ్య భారీగా పెరిగినందున బస్సులు కిక్కిరిసి పోతున్నాయి. చాలా బస్సుల్లో మూడొంతుల స్థలంలో మహిళలే ఉంటున్నారు. దీంతో పురుషులు కొందరు స్థలం లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితి అదుపుతప్పకుండా ఉండాలంటే కనీసం 2,500 కొత్త బస్సులు సమకూర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు లెక్కలేశారు. ప్రస్తుతం 40 శాతం రద్దీ పెరిగినా, ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఉన్న బస్సులతోనే నెట్టుకొస్తున్నారు.అయితే, ఆర్టీసీలో దాదాపు 4 వేల బస్సులు బాగా పాతబడి ఉన్నాయి. ఈ బస్సుల్లో రద్దీ పెరిగితే అదుపుతప్పే ప్రమాదం ఉంటుంది. ప్రమాదాలు చోటుచేసుకునే వరకు ఎదురుచూడకుండా కొత్త బస్సులు సమకూర్చుకోవాలని ఆర్టీసీ భావిస్తోంది. గతంలో ఆర్డర్ ఇచ్చిన బస్సులు కొన్ని త్వరలో సమకూరే అవకాశం ఉంది. కానీ అవి సరిపోవు. ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని కొత్త బస్సులు కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించింది

## ఇంటింటికి గడపగడపకి అయోధ్య రాముని అక్షింతలు

### విశ్వ హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పోత్నాక్ రఘువేందర్



**యదార్థవాది, భువనగిరి, 18 డిసెంబర్ :** అయోధ్య రామభవ్యమందిర ప్రారంభమహోత్సవం పురస్కరించుకొని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ఇంటింటికి,గడపగడపకి అయోధ్య రాముని అక్షింతలు అందజేయ్యాలని సంకల్పించినట్లు విశ్వ హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పోత్నాక్ రఘువేందర్ తెలిపారు. భువనగిరి పట్టణం లోశ్రీరామ భక్త భజన మండలి లో వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ భక్త భజన మండలి వద్ద వారికి అందజేశారు .సమావేశంలో విశ్వహిందూ పరిషత్ అన్ని మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రతి గడపకి అక్షంతలను జన్మభూమి దేవాలయ ఫోటోను నివేదన పత్రాన్ని అందించాల్సిన బాధ్యత కార్యకర్తలు విజయవంతంగా పూర్తి చేయాలని, జనవరి 22 విగ్రహప్రతిష్ట సందర్భంగా ఇంటింటా దీపావళి జరుపుకోవాలని ప్రతి దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని హిందూ సమాజానికి పిలుపునిచ్చారు.జిల్లా నుంచి అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ నుంచి 46 మంది స్వామిజీలకు ఆహ్వానం అందిందని బొమ్మలరామారం మండలం పర్వతాపూర్ సాయి ధామం పీఠాధిపతి శ్రీ శ్రీ రామానంద స్వామి గారికి ఆహ్వానం అందడం సంతోషకరమని పలువురు వ్యక్తలు అభిప్రాయపడ్డారు ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్ పట్టణ అధ్యక్షులు కేమోజి మల్లికార్జున చారి పట్టణ కన్వీనర్ పొన్నాల వినయ్ బిజెపి నాయకులు కొల్లోజు సతీష్ కుమార్ హిందూ పరివార్ ముఖ్య నాయకులు వివిధ మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 'రక్తదానం మహాదానం..ప్రాణదానం'

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఖ్-సిటీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ మరియు మ్యాక్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంలో గచ్చిబౌలిలోని 'క్యూ - సిటీ' లో రెడ్ క్రాస్, విద్యానగర్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారం తో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ గారు మాట్లాడుతూ 'రక్తదానం మహాదానం మరియు ప్రాణదానం' అని కంపెనీలోని ఉద్యోగులు మానవతా దృక్పథంతో మరియు ఒకరి ప్రాణం కాపాడాలని తన వంతు సాయంగా 104 మంది రక్తదానం చేశారు.

వీరిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మ్యాక్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య సిబ్బంది ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య సిబ్బంది మాలతి, అశ్విని, రజిత మరియు యూత్ ఫోర్స్ సిబ్బంది వినీల్ , మల్లేష్, శృతి, కమల్, సత్య, మహేష్, దుర్గేశ్వరి మరియు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, రెడ్ క్రాస్ వాలంటీర్లు సతీష్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిపై జనసేనాని గురి

**యదార్థవాది, గుంటూరు, 18 డిసెంబర్ :** జనసేన అధినేత పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. వైసీపీకి ఏ అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారు. ఇప్పటికే వైసిపి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ అభ్యర్థులను మార్చుతోంది. దీంతో పవన్ అలెర్ట్ అయ్యారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటనకు సంబంధించి కార్యకలాపాలను ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గాన్ని టార్గెట్ చేస్తూ వైసీపీ చేస్తున్న రాజకీయాన్ని తిప్పి కొట్టాలని భావిస్తున్నారు. పవన్ పై తరచూ వైసిపి ఒక ఆరోపణ చేస్తోంది. నిన్నటి తెలంగాణ ఎన్నికల వేళ ఏపీలో అసలు పవన్ కు ఓటు లేదని.. హైదరాబాదులో ఉంటూ చంద్రబాబు ప్రయోజనాల కోసం పవన్ పరితపిస్తున్నారంటూ విపరీత వ్యాఖ్యలు చేసింది. దీనికి కౌంటర్ ఇవ్వాలని పవన్ భావించారు. అందుకే తన ఓటును మంగళగిరి కి మార్చుకున్నారు. మంగళగిరి పరిధిలోని కొత్తగా ఇల్లు కట్టుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే జగన్ తాడేపల్లి లో, చంద్రబాబు ఉండవల్లి లో నివాసం ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో మరోసారి వైసీపీ నుంచి విమర్శలు రాకుండా పవన్ జాగ్రత్త పడ్డారు. ఓటుతో పాటు నివాసాన్ని సైతం మంగళగిరిలో ఏర్పాటు చేసుకుని ఆరోపణలకు చెక్ చెప్పాలని డిసైడ్ అయ్యారు. మంగళగిరి నియోజకవర్గ నుంచి లోకేష్ మరోసారి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదే సమయంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి హై కమాండ్ చెక్ చెప్పింది. టికెట్ ఇవ్వబోమని తేల్చడంతో ఆళ్ల పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.

మంగళగిరిలో వైసీపీ వ్యూహాత్మకంగా బీసీ కార్డును తెరపైకి తెచ్చింది. బిసి సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవిని బరిలో దించనుంది. లోకేష్ ను ఎలాగైనా ఓడించాలని సీఎం జగన్ భావిస్తున్నారు. మంగళగిరిలో బీసీ సామాజిక వర్గం కూడా ఎక్కువ. మిత్ర ధర్మంగా పవన్ లోకేష్ ను గెలిపించు కునేందుకు తనవంతు ప్రయత్నంగా ఓటు మార్చుకున్నారు అన్న ప్రచారం జరుగుతోంది. మొత్తానికైతే వైసిపి ఆరోపణలతో పాటు లోకేష్ ను ఓడించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు చెక్ చెప్పేందుకుపవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



**యదార్థవాది, డోర్నకల్ డిసెంబర్ 18:** డోర్నకల్ నియోజకవర్గం చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఘనవిజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు ప్రజలు అందించారు.ఇంతటి అఖండ విజయానికి కృషిచేసిన మాజీ ప్రజా ప్రతినిధి రామసహాయం సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సురేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పోరాటం ఆగదు





**యదార్థవాది, కౌతాళం, డిసెంబర్ 18:** కౌతాళం మండలంలో అంగన్వాడీల సమ్మె ఏడవ రోజుకు చేరినది. అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కక్ష సాధింపు ధోరణితో అంగన్వాడి సెంటర్ బీగాలు పగలగొట్టడం, పిల్లల బాధ్యత సచివాలయముకు అప్పగించడము, ఇది ఎక్కడ కూడా సక్సెస్ కాకపోవడం వల్ల, మరి ప్రభుత్వము మా పిల్లలను స్కూలుకు అప్పగించడం సరైన పద్ధతి కాదని ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎంఈఓ గారికి మా బాధను తెలియజేయడమైనది,

అనంతరం తాసిల్దార్ ఆఫీస్ కు ర్యాలీగా బయలుదేరి ఆఫీస్ ముందు ధర్నా చేసి తాసిల్దార్ గారికి మెమోరండం ఇవ్వడం అయినది. ఈరోజు స్పందన ఆఫీస్ దద్దరిలేటట్లు నినాదాలతో మారు మోగినది. ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ అంగన్వాడి ఉద్యోగస్తులకు సహకరించాలని కోరడమైనది.ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి ,రోజుమేరీ, కాసింబి, పుష్ప, దీప్తి, చామండి, విజయలక్ష్మి ,రాధా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యానికి హైకోర్ట్ షాక్

### ఎన్నికలపై విచారణ 21కి వాయిదా..





**యదార్థవాది, పెద్దపల్లి డిసెంబర్ 18:** సింగరేణి ఎన్నికలపై హైకోర్టు విచారణ 21కి వాయిదా వేసింది. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధన కార్యదర్శి హైకోర్టులో వేసిన పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం మారిన నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లకు, సిబ్బంది నియామకానికి మరికొంత సమయం కావాలని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం విచారించాల్సి ఉండగా 21వ తేదీకి వాయిదా వేశారు.కాగా, ఈనెల 27వ తేదీని ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించిన క్రమంలో ఎన్నికలను మార్చికి వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అనే విషయంలో ఎటు తేలక పోవడంతో కార్మిక సంఘాలు అయోమయానికి గురవుతున్నాయి.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి భాగం)

లక్ష రూపాయలు మెడికల్ క్లెయిమ్ మంజూరు చేస్తు మూడవ ఫైల్ సంతకం చేశారు.ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణీప్రసాద్, టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు అభినందించారు.



యదార్థవాది, న్యూ ఢిల్లీ, 18 డిసెంబర్ : ఇండియన్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంపై విష ప్రయోగం జరిగింది. దావూద్ ఇబ్రహీంకు ఎవరో విషమిచ్చి చంపేందుకు ప్రయత్నించినట్లు.. ప్రస్తుతం పాకిస్తాన్‌లోని కరాచీలో ఉన్న అతడు ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు ప్రముఖ ఆంగ్ల న్యూస్ వెబ్‌సైట్స్‌లో వార్తలు వస్తున్నాయి. అయితే అతడు ఏ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడనే విషయం బయటకు రాలేదు. మరోవైపు దావూద్‌పై విష ప్రయోగం చేసింది ఎవరని అతని సిబ్బంది ముమ్మరంగా గాలిస్తుంది.దావూద్ ఇబ్రహీం ప్రస్తుతం పాకిస్తాన్‌లో నివసిస్తున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ పఠాన్ మహిళను రెండో పెళ్లి చేసుకున్న దావూద్ గత కొంతకాలంగా కరాచీలోనే నివసిస్తున్నాడు.1993 ముంబై పేలుళ్ల తర్వాత ఇండియా మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా దావూద్ ఇబ్రహీంపై ముద్ర పడింది. 2003లో అమెరికా కూడా అతన్ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించింది. గతేడాది తమ భూభాగంలోని 88 ఉగ్రవాద సంస్థలపై ఆంక్షలు విధించిన సందర్భంగా తొలిసారి దావూద్ తమ దగ్గరే ఉన్నాడని పాక్ అంగీకరించింది. అతన్ని తమకు అప్పగించాలని ఎన్నోసార్లు ఇండియా డిమాండ్ చేసినా పాక్ వినిపించుకోలేదు. ఇక అతడి కోసం ఇండియానే కాకుండా ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు వెదుకుతున్నాయి.

## కరాటే పోటీల పేరిట మోసం

యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ : కరాటే చాంపియన్ షిఫ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షాలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కరాటే మాస్టర్ పై బాధితులు సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైదాబాద్ లోని ఓ ప్రైవేటు స్కూల్లో కరాటే మాస్టర్గా రాజానాయక్ పనిచేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇసు న్నారు. సెప్టెంబర్లో ముంబాయిలో కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఉన్నాయని. మీ పిల్లలు అందులో పాల్గొంటే మంచి భవిష్యత్ ఉంటుందని నమ్మబలికాడు. అందుకు ఒకరికి రూ.22 వేలు ఖర్చు అవుతుందని చెప్పాడు. డబ్బులు లేకుంటే క్రెడిట్ కార్డు ఇస్తే షాపింగ్ చేసి అందులో వచ్చే బోనస్ డబ్బులు సరిపోతుందని తిరిగి వాడుకున్న బిల్లు చెల్లిస్తానని. చెప్పాడు. దీంతో పలువురు తల్లిదండ్రులు తమ క్రెడిట్ కార్డులు, మరికొందరు డబ్బులు చెల్లిం చారు. నెలలు గడుస్తున్నా క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించకపోవడంతో బాధితులు నిలదీశారు. దీంతో రాజునాయక్ తప్పించుకోని తిరుగుతుండటంతో సైదాబాద్ పోలీసులను ఆశ్రయించారు. వెంకట రమణ. రవికాంత్ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు

## హస్తినాపురం డివిజన్ శ్రీరమణ కాలనీ వైన్ షాపు

### కాలనీ వాసుల ఆందోళన

యదార్థవాది, రంగారెడ్డి, 18 డిసెంబర్ : ఒకవైపు గుడి మరోవైపు మరోవైపు బడి ఉన్నకూడ లెక్కచేయకుండా వైన్స్ పర్మిషన్ ఇచ్చారు. ఇష్టానుసారంగా వైన్స్ ఏర్పాటుకు పర్మిషన్లు ఎక్సైజ్ అధికారులు ఇస్తున్నారని కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. హస్తినాపురం శ్రీరమణ కాలనీలో రాత్రికి రాత్రే వైన్స్ ఏర్పాటుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహిళలు వైన్స్ షాప్ ముందు ధర్నాకు దిగారు.

ఒక పక్క గుడి మరోవైపు బడి ఉన్నకూడా ఎలా పర్మిషన్ ఇచ్చారని వైన్స్ షాపుకు గుడికి దాదాపు వంద మీటర్ల దూరం ఉండాలని నిబంధనలు ఉన్నకుడా వాటిని లెక్కచేయకుండా లంచాలు తీసుకుని అనుమతులు ఇచ్చారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు . రాబోవు రోజుల్లో తమ ఇల్లలోకి రావాలన్న పోవలన్న వైన్స్ షాపు దాటే వెళ్లాల్సి వస్తుంది. ప్రక్కన ప్రభుత్వ పాఠశాల ఉన్నా కూడా లెక్కచేయకుండా వైన్స్ ఏర్పాటు చేయడం గతనెల నందనవనంలో గంజాయిమత్తులో చిన్నారిని అత్యాచారంచేసిన ఘటన మరవకముందే ఇటువంటి షాపులు ఏర్పాటు చేసి మహిళలకు చిన్నారులకు భద్రత లేకుండా చేస్తున్నారని తక్షణమే ఇక్కడినుండి షాపు తీసివేయలని కాలనీవాసులు ధర్నాకు దిగారు.

## కారు బోల్తా..ఆరుగురికి తీవ్ర గాయాలు

యదార్థవాది, వికారాబాద్, 18 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఖానీజాపూర్ గేట్ సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో ఆరు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుండడంలో హైదరాబాద్ కు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు అంటున్నారు. వాహనంలో ప్రయాణిస్తున్న వాళ్లంతా యువకులే. షఫీ, నజీర్, సోహెబ్, దావూద్, ఆసిఫ్ నదీబ్ తదితరులు ఉన్నట్లు సమాచారం.

## రామప్పను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉందని అపురూప శిల్ప సంపదకు ప్రసిద్ధి. కన్ను ఆర్పకుండా చేసే శిల్పాలు, అరుదైన లేత ఎరుపు రాతి నిర్మాణం.. శాండ్బాక్స్ సాంకేతికత, నీటిలో తేలియాడే రాళ్లతో పైకప్పు నిర్మాణం? వంటి ఎన్నో ప్రత్యేకతలు రామప్ప సొంతం అని రామప్ప ను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తామని కాకతీయ రాజులు గా సమ్మక్క సారలమ్మ పాలనలో రామప్ప లాంటి నిర్మాణాలు జరిగాయి అని, కాకతీయులు ఎక్కడ ఉన్నా టెంపుల్ టౌన్ కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు రామప్ప కు యూనెస్కో గుర్తింపుకు కృషి చేసిన ప్రొఫెసర్ పాండు రంగ రావు,పాపారావు ల కృషి ఎనలేనిది అని సీతక్క అన్నారు అందరి సహకారం తో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అని మంత్రి సీతక్క అన్నారు

సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ షబ్బీర్ అలీ, వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కునర్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ని తెలంగాణ లో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం



ఆహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారం లో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్ లుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెపుతూ తీర్మానంచేశారు..అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు

పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ మానిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను, హామీలను ప్రజలు పూర్తిగా విశ్వసించారు. కాంగ్రెస్పార్టీ కి తెలంగాణ లో మంచి విజయం కల్పించారు. వారికి ధన్యవాదాలు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి సారించాలి. మంచి విజయాలు అందేలా మనం కష్టపడి పని చేయాలనిఅన్నారు.

## బస్సుల్లో పెరిగారు.. మెట్రోలో తగ్గారు

యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ : తెలంగాణా వ్యాప్తంగా ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి మహిళల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. హైద్రాబాద్‌లో ఎక్కువగా స్టూడెంట్స్, ఉద్యోగస్తులతో ఆర్టీసీ బస్సుల్లో కిక్కిరిసినంత రద్దీ కనిపిస్తోంది. ఇక ఆర్టీసీల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో, ఆ ఎఫెక్ట్ కొంత మెట్రో రైళ్లపై కనిపిస్తోంది. లాంగ్ జర్నీ చేసే వాళు తప్పా, ఎక్కువ మంది ఆర్టీసీ ఫ్రీ సర్వీస్‌లను వాడుకుంటున్నారు.

గ్రేటర్ హైద్రాబాద్ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు లేడీస్ తో కిటకిటలాడుతున్నాయి. ప్రధాన రూట్లలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో రష్ కనిపిస్తోంది. షాపింగ్ ఏరియాలు, గుళ్లు, టూరిజం స్పాట్‌లు, హాస్పిటల్స్, ఆఫీస్ రూట్లలో వెళ్లే బస్సుల్లో లేడీస్ రద్దీ ఉంటోంది. ఫ్రీ స్కీమ్ అమలైనప్పటి నుండి బస్సుల్లో సీట్లు దొరకడంలేదంటున్నారు ప్రయాణికులు. ప్రధాన ఏరియాలను కలుపుతూ వెళ్లే బస్సులన్నీ మహిళా ప్రయాణికులతో రద్దీ గా కనిపిస్తున్నాయి.ఇక హైద్రాబాద్ మహానగరంలో పబ్లిక్ నుండి మంచి ఆదరణ పొందుతున్న మెట్రో రైల్‌పై ఆర్టీసీ ఫ్రీ స్కీమ్ ప్రభావం కనిపిస్తోంది. నాన్ పీక్ అవర్స్ లో మెట్రో రైళ్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం ఆఫీస్ టైమింగ్స్ లో మాత్రం మెట్రో బోలు ఫుల్ అవుతున్నాయి. అందులోనూ ఆడవాళ్ల కంటే మగవారి సంఖ్యే ఎక్కువ ఉంటోంది. గతంలో రోజు 5లక్షల వరకు మెట్రో రైడర్ షిప్ నమోదు అయ్యింది. అయితే, ఆర్టీసీలో మహిళలకు ఉచితం ఇవ్వడంతో కొంత వుమెన్ క్రౌడ్ మెట్రో కంటే ఆర్టీసీ వైపు మొగ్గు చూపుతున్నారు. దాదాపు 12 వందల నుండి 15 వందల వకు సేవ్ అవుతుందంటున్నారు. మరికొందరు మెట్రో స్టేషన్స్ వరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం వినియోగించుకుంటూనే, రోడ్ ట్రాఫిక్ ఇబ్బందులు ఫేస్ చేయకుండా మెట్రోను ఆశ్రయిస్తున్నారు అమ్మాయిలు. అయితే గతం కంటే కొంత లేడీస్ రష్ తగ్గిందని, కూర్చోవడానికి మెట్రో లో సీట్లు దొరుకుతున్నాయంటున్నారు ఇతర ప్రయాణికులు.ఆర్టీసీ ఉచితం ప్రయాణం అమలు వల్ల మెట్రో కు అంత ఎఫెక్ట్ ఉండదని, మెట్రో రైళ్ల క్రౌడ్ సెపరేట్ అంటున్నారు హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు. ప్రస్తుతానికి ఆర్టీసీ రద్దీ మెట్రో రైళ్లపై ఎఫెక్ట్ చెప్పలేమని, మరో కొద్దీ రోజులు తర్వాత మెట్రో డైలీ రైడర్ షిప్‌పై క్లారిటీ వస్తుందంటున్నారు. సాధరణంగా సిటిలో ఐటీ, సాఫ్ట్ వేర్ ఎంప్లాయిస్ ఎక్కువగా మెట్రో జర్నీకి అలవాటు పడ్డారు. దీంతో లాంగ్ జర్నీ చేసే వాళ్లు, ఉప్పల్, ఎల్బీనగర్ నుండి హైటెక్ సిటి, రాయదుర్గం, కూకట్‌పల్లి ఏరియాలకు వెళ్లే వారు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా పొల్యూషన్, ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కావడం, బేగంపేట్, పంజాగుట్ట, అమీర్ పేట్, లక్డి కా పూల్, లాంటి ట్రాఫిక్ ఏరియాలను దాటుకొని రావడానికి మెట్రో నే బెటర్ అంటున్నారు.

మరికొందరు లేడీస్ అయితే సొంత వాహనాలను పక్కన పెట్టి ఆర్టీస్ సర్వీస్ ను వాడుకుంటున్నారు. మెట్రో లో వెళ్లే వారు కూడా ఫ్రీ జర్నీనీ ఉపయోగించుకుంటున్నారు. అయితే పీక్ అవర్స్ లో బస్సుల సంఖ్య పెంచాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది.ప్రస్తుతం నగరంలో ఎండ్ టూ ఎండ్ మెట్రో స్టేషన్స్, ఇంటర్ చేంజ్ మెట్రో స్టేషన్ వద్ద తప్ప మిగాతా స్టేసన్స్ ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. దీనికి తోడూ మెట్రో స్టేషన్స్, రైళ్లలో లేడీస్ రష్ కంటే మగవాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. మెట్రో స్టేషన్స్ వరకు, అలాగే మెట్రో స్టేషన్స్ నుండి ఆఫీస్ లకు వెళ్లే వారు ఆర్టీసీ ఫ్రీ జర్నీనీ వాడుకుంటున్నారు. మరో వారం పది రోజుల్లో మెట్రో రైళ్లలో డైలీ రైడర్ షిప్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## గాడిలో బండి...

యదార్థవాది, కరీంనగర్, 18 డిసెంబర్ : కరీంనగర్ ఎంపీ బండి సంజయ్.. ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజారిటీ కోసం ప్లాన్ చేస్తున్నారు. కరీంనగర్‌లో ఇప్పుడే రాజకీయం వేడెక్కింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తీసుకవచ్చే వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఎంపీ ఎన్నికల నాటికి గ్రౌండ్ లెవల్‌లో పటిష్ట పర్చుకోవాలన్న లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు వేస్తున్నారు. లోకసభ పరిధిలో కేంద్రం నుంచి మంజూరు చేయించిన నిధుల వివరాలను కూడా ప్రజలకు చేరవేయాలని భావిస్తున్నారు. తాజాగా ఏడు సెగ్మెంట్లలోని పార్టీ శ్రేణులతో కీలక సమావేశం కూడా ఏర్పాటు చేసి క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎంపీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో పడ్డారు. లోకసభ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో పార్టీ శ్రేణులు కార్యక్షేత్రంలోకి దిగాలని పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే ఎన్నికల రణరంగలోకి దూకిన సంజయ్ బూత్ లెవల్లో పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న లోక్ సభ ఎన్నికల నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరగాలని సంకల్పించిన ఆయన ఆ దిశగా క్యాడర్‌ను పురమాయిస్తున్నారు.బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పాటు కేంద్రం ద్వారా ఇప్పించిన నిధులకు సంబంధించిన వివరాలను కూడా పార్టీ శ్రేణులకు ఇచ్చి తాము చేసిన అభివృద్ది గురించి ముందస్తుగానే వివరించాలని సంజయ్ సూచించారు. గ్రామ గ్రామాన కూడా అభివృద్ది పనులకు సంబంధించిన చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు. ఏడు సెగ్మెంట్లలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల చివరి వారంలో 20 వేల మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి ప్లాన్ చేస్తున్నారు. బండి సంజయ్ పలు అంశాలను వారికి వివరించారు. జాతీయ భావమే కాదు కేంద్రం ద్వారా నిధులు ఇప్పించడంలోనూ ముందు వరసలో నిలిచిన విషయాన్ని ప్రజలకు చేరవేసినట్టయితే సునాయసమైన విజాయాన్ని మరో సారి అందుకోవచ్చని బండి సంజయ్ అంచనా వేస్తున్నారు. ఇందులో భాగంగానే బండి సంజయ్ ముందస్తుగా పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. సిట్టింగ్ ఎంపీగా ప్రజల్లోకి ముందుగానే చొచ్చుకుని వెళ్తే.. ప్రత్యర్థి పార్టీలు వెనకపబడిపోతాయమని ఎన్నికల నాటికి తనకు లాభిస్తుందని భావించిన సంజయ్ ఇప్పుడే కార్యరంగంలోకి దూకారని తెలుస్తోంది.గతంలో ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిన ప్రాంతాల్లోని ప్రజలతో మమేకం అయ్యేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నెలఖారున లోకసభ పరిధిలోని పార్టీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏడు సెగ్మెంట్ల పరిధిలోని పార్టీ క్యాడర్‌ను ముందుగానే సమాయత్తం చేసి సానుకూల ఫలితాలు రాబట్టేందుకు కదనరంగంలోకి దూకారు. ఇక ఈసారి అధిక మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ నేతలు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తామని అంటున్నారు.

## గోదావరి ఎమ్మెల్యేల్లో టెన్షన్... టెన్షన్...

యదార్థవాది, రాజమండ్రి, 18 డిసెంబర్ : వైసీపీలో టెన్షన్ కొనసాగుతోంది. అభ్యర్థుల మార్పునకు సంబంధించి రెండు జాబితా సోమవారం విడుదల కానుంది అని తెలియడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 11 మంది అభ్యర్థులను మార్చిన సంగతి తెలిసిందే. అందులో ముగ్గురు మంత్రులకు స్థానచలనం జరిగింది. చాలామంది ఎమ్మెల్యేలకు ప్లేస్ మారింది. కొందరికి టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎటువంటి సంచలనాలు బయటపడతాయోనని పార్టీలో ఒక రకమైన చర్చ నడుస్తోంది. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల విషయంలో హైకమాండ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు సమాచారం.

ఓ ముగ్గురు ఎమ్మెల్యేలను పిలిచి మార్పు విషయం స్పష్టం గా చెప్పడంతో గోదావరి జిల్లాలో వాతావరణం వేడెక్కింది. మరికొందరి పేర్లు మార్చుతారని ప్రచారం జరగడంతో ఆయా నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం సమావేశం అయ్యింది. స్థానిక ఎమ్మెల్యేకు మద్దతుగా వారు మాట్లాడడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల మార్పు తప్పదన్న నియోజక వర్గాల్లో ఒక రకమైన చర్చ నడుస్తోంది. అస్పష్టత నెలకొంటోంది. ఎవరికి టిక్కెట్లు ఉంటాయో? ఉండవో? అని ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల్లో రకరకాలైన పేర్లు తెరపైకి వస్తున్నాయి.కాకినాడ జిల్లా వైసీపీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. హై కమాండ్ నుంచి కొందరు వైసీపీ ఎమ్మెల్యేలకు పిలుపు వచ్చిందని ప్రచారం సాగడంతో మిగిలిన వారిలో టెన్షన్ పెరిగింది.

ప్రధానంగా ఎమ్మెల్యేలు చంటిబాబు, ప్రసాద్, దొరబాబులకు పిలుపు వచ్చినట్లుగా చెబుతున్నారు. అయితే అటు జగ్గంపేటలో సైతం ద్వితీయ శ్రేణి నాయకత్వం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్కడ కూడా అభ్యర్థిని మార్చుతారని టాక్ నడుస్తోంది. కాకినాడ ఎంపీ వంగా గీతను పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని చెబుతున్నారు. 2009లో ఆమె పిఆర్పీ నుంచి గెలవడమే అందుకు కారణం. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబు ని ఎంపీగా స్థానచలనం కల్పిస్తారని తెలుస్తోంది. జగ్గంపేట టిక్కెట్టు మాజీ మంత్రి తోట నరసింహం కి ఇస్తారని టాక్ నడుస్తోంది. 2004, 2009 ఎన్నికల్లో ఆయన గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పని చేశారు. దీంతో అక్కడ మార్పు అనివార్యంగా కనిపిస్తోంది. అదే జరిగితే సిట్టింగ్ ఎమ్మెల్యే చంటిబాబు పరిస్థితి ఏంటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆయనకు ప్రత్యామ్నాయ అవకాశం ఇస్తారా? లేకుంటే పక్కన పెడతారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రత్తిపాడు అసెంబ్లీ సీటుకు సంబంధించి పర్వత ప్రసాద్ కు కూడా ఈసారి టికెట్ కష్టమేనని తెలుతోంది. మొత్తానికైతే రెండో జాబితాలో ఉభయగోదావరి జిల్లాల నేతల భవితవ్యం ఉన్నట్లు తేలుతోంది.



యదార్థవాది,న్యూఢిల్లీ, 18 డిసెంబర్ : దేశంలో కరోనా మహమ్మారి-19 మరోసారి విజృంభిస్తున్నది. ఆదివారం ఒక్కరోజే కొత్తగా 335 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. వారిలో నలుగురు కేరళలోనే ఉండటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో 1,701 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 4.50 కోట్లు (4,50,04,816) దాటింది. వీరిలో 4.46 కోట్ల మంది కోలుకున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. కరోనా వల్ల 5,33,316 మంది మరణించారని తెలిపింది. దీంతో దేశవ్యాప్తంగా కరోనా రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.19 శాతంగా ఉందని పేర్కొంది. ఇప్పటివరకు 220.67 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు ఇచ్చినట్లు చెప్పింది.కాగా, కేరళలో జేఎన్-1 (ఏఐ.1) అనే కొత్త కరోనా వేరియంట్ బయటపడిన విషయం తెలిసింది. దీనివల్ల 73 ఏండ్ల మహిళ సహా నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు చనిపోయారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అనుమతి లేకుండా బోరు బావులు వేయరాదు

### రైతులకు వాల్టా చట్టం పై అవగాహన

### ప్యారా లీగల్ వాలంటర్ ఎం శ్రీనివాస్ యాదవ్




యదార్థవాది, నాగర్ కర్నూల్, 18 డిసెంబర్ : అనుమతి లేకుండా బోరు బావులు వేయరాదనీ ప్యారా లీగల్ వాలంటర్ ఎం శ్రీనివాస్ అన్నారు, సోమవారం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంలో రైతులకు వాల్టా చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు గురించి 2004 సంవత్సరాలకి ముందు ఉన్నటువంటి బోరు బావులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.2004 తర్వాత ఎవరైనా వ్యవసాయ భూమిలో బోర్ వెయ్యడానికి లేదా బావినీ తీయడానికి అనుమతుల కోసం మండల తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి ఇచ్చే ముందు భూగర్భ జలా శాఖ నుండి ఇక్కడ నీటి లభ్యత ఉంది అని సర్టిఫికెట్ జారీ చేయాలి. తర్వాత విద్యుత్తు కలెక్షన్ ఇవ్వడానికి వీలవుతుందని విద్యుత్ శాఖ వారి సర్టిఫికెట్ తప్పనిసరి ,ఇలా అనుమతి ఇచ్చిన తర్వాతనే బావికానీ, బోరు కానీ, వెయ్యాలి. అనుమతి లేకుండా వేసినట్లయితే దాన్ని శాశ్వతంగా మూసివేసి అధికారం తహసిల్దార్ కు కలదు. కావున ప్రతి రైతు కూడా చట్టం పై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వట్టేపు యాదగిరి, రెడ్ లక్ష్మయ్య, దస్తగిరి, కృష్ణాయ, బాను, రామస్వామి , శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు డ్రగ్ పెడ్లర్లు అరెస్టు

యదార్థవాది, మల్కాజ్ గిరి, 18 డిసెంబర్ : నూతన సంవత్సర వేడుకల కోసం రాజస్థాన్ నుంచి హైదరాబాద్ కి ఒపియం, పొప్పీ స్ట్రా డ్రగ్స్ ను అక్రమంగా తరలించి డ్రగ్స్ అమ్మకానికి సిద్ధం చేసిన రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శశిపాల్ బిష్ణోయ్, మదన్లాల్ బిష్ణోయ్ అనే ఇద్దరు అంతర్ రాష్ట్ర డ్రగ్స్ సరఫరా నిందితులను మల్కాజ్ గిరి ఎస్ ఓ టి , కుషాయి గూడ పోలీసులు అరెస్ట్ చేసారు.

నిందితుల నుండి 56 లక్షల విలువైన 3.5 కేజీల ఓపియం, 45 గ్రాముల పొప్పిస్ట్రా పౌడర్, 2.80 లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు. కొత్త సంవత్సరం వేడుకల కోసం డ్రగ్స్ సరఫరా చేస్తుండగా పక్క సమాచారం తో పట్టుకోవడం జరిగిందనీ, మదన్ లాల్ జీఆర్ ట్రావెల్స్ లో ఒక బస్ ను ఎంగేజ్ లో పెట్టాడు. అక్కడ ట్రావెల్స్ లో వచ్చిన నష్టాన్ని పూడ్చడానికి అప్పటికే డ్రగ్స్ సరఫరా లో అనుభవం ఉన్న శశిపాల్ తో కలిసి ఈ అక్రమ డ్రగ్స్ సరఫరా చేయటం ప్రారంభించాడు.

శశిపాల్ బిబ్నోష్ణయ్ గతం లో కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ జైల్ కి వెళ్లాడు. రాజస్థాన్ నుండి ఈ డ్రగ్స్ ను బస్ లో తరలించగా పట్టుకున్నామని సిపి అన్నారు. దీంతో డ్రగ్స్ తో ఈవెంట్ చేసే వారికి బ్రేక్ వేసినట్లు అయిందన్నారు. నిందితులు వాళ్ళకి తెలిసిన ఫ్రెండ్స్ కి అమ్మడానికి చిన్న పాకెట్స్ గా తయారు చేసారు. ఇలాంటి డ్రగ్స్ సరఫరా చేస్తూ దొరికితే కఠినంగా శిక్ష పడేలా చేస్తున్నామన్నారు. ప్రధాన నిందితుడు శశిపాల్ పై పిడి ఆక్ట్ కూడా నమోదు చేయబోతున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ విషయం లో నూతన ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. రానున్న నూతన సంవత్సర వేడుకల్ని దృష్టిలో పెట్టుకొని అన్ని పబ్స్ , బార్ అండ్ రెస్టారెంట్ లపై పై ప్రత్యేక నిఘా పెట్టామని అయన అన్నారు.

ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నియోజకవర్గం నుంచి బాలినేని తప్పుకోవడానికి ఏమాత్రం ఇష్టపడరు. ఇది అందరికీ తెలిసిన విషయమే. సీఎం జగన్ సర్వేల్లో బాలినేనికి వ్యతిరేక గాలి వీస్తున్నట్లు వచ్చింది. దీంతో ఆయన్ని కూడా పక్కన పెట్టి టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్థన్‌రావును దీటుగా ఎదుర్కొగల నేత కోసం పరిశీలించారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరాంను ఒంగోలు బరిలో దించాలనే ఆలోచనకు వచ్చారు. దీనికి బాలినేని సహకరించకపోవచ్చు. ఇలా నియోజకవర్గాన్ని నష్టపోవడం కన్నా ముందుగా బాలినేనితో చర్చించి ఆయన స్వతంత్రంగా పోటీ నుంచి తప్పుకుంటే పార్టీలో భవిష్యత్ ఉంటుందనే భరోసా ఇవ్వడానికి హైదరాబాద్‌లో ఎంపీ విజయసాయిరెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది. విజయసాయిరెడ్డితో బాలినేని చర్చల సారాంశం బయటకు రాలేదు. శుక్రవారం రాత్రి బాలినేని తన రాజకీయ భవిష్యత్తు గురించి అనుచరులతో చర్చించినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీలో చేరి ఒంగోలు నుంచి టీడీపీ-జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తే ఎలా ఉంటుందనే విషయంపై మాట్లాడినట్లు సమాచారం. బాలినేనికి ఒంగోలు అసెంబ్లీ సీటు ఇచ్చేందుకు పవన్ చంద్రబాబును ఒప్పించగలరా! బాలినేని జనసేనలో చేరడం ద్వారా వైసీపీలో ఏమేరకు ప్రభావం ఉంటుంది? టీడీపీని ఏళ్ల తరబడి కాపాడుకుంటున్న దామచర్ల జనార్ధన్ పరిస్థితేమిటి! ఆయన్ని అవసరాన్ని బట్టి ఎంపీగా బరిలోకి దింపుతారా లేక కందుకూరుకు పంపిస్తారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మాజీమంత్రి బాలినేని వ్యవహారంపై మూడు పార్టీలు ఆచితూచి వ్యవహరించే అవకాశమున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఏడుపాయల దగ్గర ప్రయాణికులు అందోళన

**యదార్థవాది, మెదక్, 18 డిసెంబర్ :** కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి చౌరస్తా వద్ద ప్రయాణికులు ఆదవారారం రాత్రి ఆందోళనకు దిగారు. ఏడుపాయల దర్శనం కోసం వచ్చిన ప్రయాణికులు, తిరుగు ప్రయాణానికి బస్సులు లేకపోవడంతోమూడు గంటలుగా పడిగాపులు గాసారు. ఉచిత ప్రయాణం పేరిట తెలంగాణ ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గించిందని వారు ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి తమకు బస్సులు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. ...

## రద్దయిన ఏయిర్ ఇండియా విమానం

### అయ్యప్పలకు తప్పని తిప్పలు

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** శబరిమల కి వెళు న్న అయ్యప్ప భక్తులకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో తిప్పలు తిప్పలేదు. సాంకేతిక కారణాలతో వారు వెళ్లాల్సిన ఫ్లైట్ ను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. మధ్యాహ్నం రెండు గంటలకు శబరివెళ్లేందుకు ఫ్లైట్ ఏర్పాటు చేసామని సంస్థ ప్రకటించింది. సాంకేతిక కారణాలకు సాకుతో రద్దు చేయడంతోఅయ్యప్పలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఫ్లైట్ నిర్వహకులు పొంతన లేని సమాధానం చెప్పడం ఎయిర్పోర్ట్లో లోనే వేచి చూసారు.ఎయిర్ ఇండియా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇరుముడి కి ఆలస్యం అవుతుందని వారు అంటున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన 60 మందికి పైగా అయ్యప్పలు ఎయిర్ ఇండియాఫ్లైట్లో శబరికి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నారు...

## శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

**యదార్థవాది, శ్రీశైలం, 18 డిసెంబర్ :** నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భారీగా పెరిగిన భక్తుల రద్దీ సోమవారం కావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగింది క్షేత్రమంత భక్తజనంతో సందడి నెలకొంది భక్తులువేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవారిదర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజుఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, మంచినీరు అందిస్తున్నారు.

## క్వాడ్జ్ గ్రామంలో సోమిరెడ్డి గ్రామనిద్ర

**యదార్థవాది, నెల్లూరు, 18 డిసెంబర్ :** కెజిఫ్ ను తలపించే విధంగా మైన్స్ మాఫియా ఏదేచిగా రెచ్చిపోతుంది. కోర్టుల ఆర్డర్లను సైతం బెకారత్తు చేయకుండా అక్రమ మైనింగ్ చేస్తున్నారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం అనేక గ్రామాల్లోజరుగుతున్న అక్రమ క్వాడ్జ్ మాఫియా పై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గ్రామములోని నిద్రించి సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్వగ్రామం పక్కనే రోజుకి 2 నుండి 4 కోట్లరూపాయల విలువచేసే క్వాడ్జ్ స్టోన్ ను అక్రమింగా తరలిస్తున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకుండా బ్లాస్టింగ్ చేపట్టడంతో పరిసర ప్రాంతాల్లోనే గిరిజనులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కే జి ఎఫ్ ను తలపిస్తున్న కాకాణి గోవర్ధన్ ఫ్యాక్టరీ లో వైయస్ భారతీ రెడ్డి విజయ సాయి రెడ్డి వాటాలకు పోను కోట్ల రూపాయలు సామంత రాజులు దోచుకుంటున్నారని విమర్శించారు. అక్రమ మైనింగ్ ఆపే వరకు దీక్ష కొనసాగిస్తానన్నారు.

సోమిరెడ్డి దీక్షకు మద్దతుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు మస్తాన్ యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు సోమిరెడ్డికి మద్దతు తెలిపారు.

వేరియంట్స్ కన్నా చాలా ప్రమాదకరమైందని సైంటిస్ట్‌లు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చారు. తిరువనంతపురంలో ఓ వ్యక్తికి టెస్ట్ చేయగా..ఈ వేరియంట్ బయటపడింది. డిసెంబర్ 8వ ఈ విషయం వెల్లడైంది. 79 ఏళ్ల మహిళకు ఫ్లూ లక్షణాలు కనిపించగా టెస్ట్ చేశారు. కొవిడ్ నుంచి రికవరీ అయినప్పటికీ ఫ్లూ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా మరోసారి ఆందోళన పెంచుతోంది. ఈ వేరియంట్‌తో కేసులు కూడా పెరుగుతున్నాయి. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ గా ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ అమెరికాలో తొలిసారి ఈ వేరియంట్ కేసు నమోదైంది. డిసెంబర్ 15న కూడా చైనాలో ఇదే వేరియంట్ 7 కేసులు నమోదయ్యాయి. స్పైక్ ప్రోటీన్‌లో తప్ప ఐం.2.86, జేన్.1 వేరియంట్స్‌కి పెద్దగా తేడా కనిపించడం లేదని ఇప్పటికే శాస్త్రవేత్తలు వెల్లడించారు.

ఈ వేరియంట్ వైరస్ ఉపరితలంపై ఉండే వేగంగా వ్యాప్తి చెందేందుకు కారణమవు తోంది. స్పైక్ ప్రోటీన్‌ని కట్టడి చేసే వ్యాక్సిన్‌లు అన్నీ ఈ జేన్.1 వేరియంట్‌పై కచ్చితంగా పని చేయాలని అంటున్నారు నిపుణులు. ఇప్పటికే ఈ వేరియంట్‌పై అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే కేసులు మరింత పెరిగే ప్రమాద ముందని వార్నింగ్ ఇచ్చారు. ఆందోళన పక్కన పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి ఈ వేరియంట్ లక్షణాలు. ఇప్పటి వరకూ ఈ వైరస్ సోకిన వాళ్లలో ఈ లక్షణాలు కనిపించాయి. కొంత మంది బాధితుల్లో శ్వాస తీసుకోవడంలోనూ సమస్యలు ఎదురవుతున్నా యి. నాలుగైదు రోజుల పాటు ఈ ఇబ్బందులు



తలెత్తుతున్నాయి. ఇప్పటికైతే...వీలైనంత ఎక్కువగా టెస్ట్‌లు చేయాలని సూచిస్తున్నారు వైద్యులు. అది కొవిడ్ వైరస్సా కాదా అని తెలుసుకోడానికై పరీక్షలు చేయాల్సిన అవసరముందని చెబుతున్నారు.

మిగతా వైరల్ ఇన్‌ఫెక్షన్లలోనూ ఇవే లక్షణాలు కనిపిస్తుండడమే ఇందుకు కారణం. అలా అని కొత్త వేవ్ వచ్చేస్తోందని భయపడాల్సిన పని లేదని అంటున్నారు వైద్యులు.

మిగతా వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌లానే వచ్చి వెళ్లిపోతుందా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేమని వివరిస్తున్నారు. అందుకే నిఘా పెంచాల్సిన అవసరముందని సూచిస్తున్నారు. మాస్క్‌లు ధరించడం, వీలైనంత వరకూ భౌతిక దూరం పాటించడం, టెస్ట్‌లు చేయించుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకో వాల్సి ఉంటుంది. ఏ మాత్రం వైరస్ లక్షణాలు కనిపించినా వెంటనే ఐసోలేట్ అవ్వాలి. ఇప్పటికే పలు వేరియంట్‌లు ప్రపంచాన్ని వణికించాయి. ఇప్పుడు మరో వేరియంట్ గుబులు పెంచుతోంది. ఇకపై ఇంకెన్ని వేరియంట్‌లు వస్తాయో స్పష్టత లేదు. కానీ ఎప్పుడైనా వైద్యులు మాత్రం జాగ్రత్తగా ఉండడమొక్కటే మందు అని చెబుతున్నారు.

## బండి చొరవతో అయ్యప్ప భక్తులకు ఊరట

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. ఎయిర్ ఇండియా అకస్మాత్తుగా సర్వీస్ రద్దు చేయడంతో శబరిమలకు వెళ్లాల్సిన 60 మందికి పైగా అయ్యప్ప భక్తులు శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే ఉండిపోయారు. మధ్యాహ్నం వెళ్లాల్సిన విమానం రద్దు అయితే ఇప్పటివరకూ ప్రత్యామ్నాయం ఎందుకు చూపించలేదని ఎయిర్ ఇండియా యాజమాన్యాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. మరో విమానం ఎప్పుడొస్తుంది, ప్రత్నామ్నాయంగా ఏం ఏర్పాట్లు చేస్తున్నారో కూడా ఎయిర్ ఇండియా చెప్పక పోవడంతో అయ్యప్ప భక్తులు ఆందోళన చెందుతున్నారు.కుత్బుల్లాపూర్ కు చెందిన 63 మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లేందుకుగానూ ఎయిర్ ఇండియా ఫ్లైట్ లో టికెట్లు బుక్ చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటల తరువాత ఎయిర్ ఇండియా విమానం బయలుదేరాల్సి ఉంది. కానీ సాంకేతిక కారణాలతో ఎయిరిండియా ఆ సర్వీసును రద్దు చేసింది. అయితే అందులో టికెట్లు బుక్ చేసుకున్న వారికి మరో విమానంలో ఏర్పాట్లు చేయలేదు, ప్రత్యామ్నాయం ఏంటనేది సిబ్బంది చెప్పడం లేదు. అయ్యప్ప భక్తుడు ఒకరు మాట్లాడుతూ.. ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరాం. ఎయిర్ ఇండియా ఐ51543 నెంబర్ సర్వీసులో టికెట్లు బుక్ చేసుకున్నారు. 2.45కు విమానం బయలుదేరాల్సి ఉంది. చెకింగ్ చేసి, విమానంలోకి వెళ్లిన తరువాత టెక్నికల్ ప్రాబ్లమ్ అని చెప్పి అందర్నీ కిందకి దించివేశారు. రెండు గంటలపాటు స్వాములను అటుఇటూ తిప్పి ఇబ్బంది పెట్టారని చెప్పారు. సోమవారం దర్శనం చేసుకుని మంగళవారం శబరిమల నుంచి తిరుగు ప్రయాణానికి టికెట్లు కూడా బుక్ చేసుకున్నామని చెప్పారు. రెండు గంటలు గంటలు అని చెబుతున్నారు. రాత్రి తొమ్మిదిన్నర దాటినా తమకు పరిష్కారం చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఫ్లైట్ వస్తుంది అందులో బెంగళూరు వరకు మమ్మల్ని పంపిస్తామని చెప్పారు. అక్కడి నుంచి కొచ్చిన్ వరకు ఎప్పుడు డ్రాప్ చేస్తారో తమకు స్పష్టమైన సమాచారం లేదని ఓ భక్తుడు ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా ద్వారానైనా తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోనని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ పరిస్థితి ఏంటో అర్థంకాని స్థితిలో వారికి ఢిల్లీ వెళ్లేందుకు ఎయిర్ పోర్టుకు విచ్చిన బీజేపీ ఎంపీ బండి సంజయ్ కనిపించారు. బీజేపీ నేతను కలిసి అయ్యప్ప స్వాములు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మధ్యాహ్నం నుంచి 7 గంటలపాటు తమకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని బండి సంజయ్ కు వివరించారు. పరిస్థితి అర్థం చేసుకున్న బండి సంజయ్ వెంటనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ఫోన్ చేసి విషయం చెప్పారు. అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు బండి సంజయ్. కేంద్ర మంత్రి సింధియా సానుకూలంగా స్పందించారు. వెంటనే ఎయిర్ ఇండియా అధికారులతో మాట్లాడిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమస్య చెప్పిన వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించిన బండి సంజయ్ కి అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పూజల పేరుతో దోపిడీ...

**యదార్థవాది, నెల్లూరు, 18 డిసెంబర్ :** ఇంద్ర సినిమాలో మీది తెనాలే, మాది తెనాలే అంటూ బంగారు నగలు రెట్టింపు చేస్తామని మోసం చేసే సీన్ ఒకటి ఉంటుంది. పూజ చేసి బంగారు నగలతో ఉడాయిస్తారు మోసగాళ్లు. సరిగ్గా అలాంటి సీన్ నెల్లూరు జిల్లాలో జరిగింది. అయితే ఇక్కడ బంగారు నగలను పూజలో పెట్టలేదు. 9లక్షల రూపాయల నగదుని పూజారులకు అప్పగించారు బాధితులు. వారు ఆ డబ్బుతో ఉడాయించారు. దీంతో లబోదిబోమంటూ బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. పూజల పేరుతో నగదు దోచుకున్న ఘటన నెల్లూరు నగరంలోని సరస్వతి నగర్ లో జరిగింది. స్థానిక సరస్వతి నగర్ లోని ఆర్ఆర్ టవర్స్ లో శ్రీనివాసులరెడ్డి, రాజమ్మ దంపతులు నివశిస్తున్నారు. శ్రీనివాసులరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు పక్షవాతం కూడా ఉంది. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా క్షీణించింది. ఆయన్ను ఆస్పత్రులకు తిప్పుతున్నా ఫలితం లేదు. అయితే ఇదే అదనుగా సుబ్బారావు అనే కేటుగాడు ఆ కుటుంబాన్ని మోసం చేశాడు. వారికి మాయమాటలు చెప్పి ఆస్పత్రి ఖర్చులకోసం దాచుకున్న 9లక్షల రూపాయలతో ఉడాయించాడు. శ్రీనివాసులరెడ్డి కుటుంబానికి కొన్నాళ్లుగా సుబ్బారావు తెలుసు. ఆ పరిచయంతోనే వారి ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. శ్రీనివాసులరెడ్డి అనారోగ్యం గురించి, ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందుల గురించి కూడా సుబ్బారావుకి తెలియడంతో అతడు పక్కా ప్లాన్ తో వారి వద్ద ఉన్న నగదు కాజేశాడు. దీనికోసం వారికి ఉన్న దైవభక్తిని వాడుకున్నాడు. శ్రీనివాసులరెడ్డి అనారోగ్యం తర్వాత వారు ఆస్పత్రులతోపాటు, ఆలయాలకు కూడా తిరుగుతున్నారు.

## ఎన్నికల అడుగులు...

### డిసెంబర్ 22, 23 తేదీల్లో కీలక సమావేశాలు

**యదార్థవాది, విజయవాడ, 18 డిసెంబర్ :** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు మొదలు పెడుతోంది.. వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. దీనికోసం ఏర్పాట్లను ప్రారంభించనుంది. 2019లో ఏపీ అసెంబ్లీతో పాటు లోక్ సభకు ఎన్నికలు జరిగాయి. వచ్చే ఏడాది జూన్ 10వ తేదీ లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంట్లో భాగంగా ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది వంటి అంశాలపై చర్చించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో అవకతవకలు, నకిలీ ఓట్లు, డబుల్ ఎంట్రీ ఓట్ల పై తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మీనాకు ఫిర్యాదులు చేసాయి. అక్కడితో ఆగలేదు కదా ఢిల్లీలో కేంద్ర ఎన్నికల కమిషన్ కు సైతం వైసీపీ, టీడీపీ, బీజేపీ లు ఫిర్యాదు చేసాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారనేది ప్రధాన పార్టీల ఆరోపణ.. ఫారం ? 7 ద్వారా భారీగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒకవైపు ఓటర్ల జాబితా పై ఇప్పటికే వచ్చిన అభ్యంతరాలపై అధికారులు పరిశీలన చేస్తున్నారు..ఈ నెల 26 వ తేదీ వరకూ ఓటర్ జాబితా పరిశీలన జరగనుంది. ఆ తర్వాత జనవరి ఐదో తేదీన ఫైనల్ ఎస్ఎస్ఆర్ ను విడుదల చేయనుంది ఎన్నికల కమిషన్.. ఈ ప్రక్రియ ఒకవైపు జరుగుతుండగానే సీఈసీ అధికారులు బృందం రాష్ట్రానికి వస్తుండటంతో ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది.. ఏపీలో అసెంబ్లీ తో పాటు లోక్ సభ ఎన్నికలు కూడా జరగనున్నాయి. దీంతో ఈసీ పక్కాగా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రానికి రానుంది. ఈ నెల 21 వ తేదీన సాయంత్రం విజయవాడకు చేరుకోనుంది. ఈ నెల 23 వ తేదీన 26 జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ముఖ్య అధికారులతో సమావేశం కానున్నారు. ఆయా జిల్లాల వారీగా ఓటర్ల జాబితాలు, ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇతర అన్ని ఏర్పాట్లు, సున్నితమైన ప్రాంతాలు.. ఇలా అన్ని విషయాలపై అధికారుల నుంచి సమాచారం తీసుకునున్నారు. మొదటి రోజు అన్ని జిల్లాలకు సంబంధించిన సమీక్షలు పూర్తి కాకుంటే ఈ నెల 23 వ తేదీ కూడా మిగిలిన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం కానున్నారు. ఇక జిల్లాల అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం సచివాలయంలో ఎన్నికలకు సంబంధించిన శాఖల అధికారులతో సమావేశమ పుతారు. రెండు రోజుల పర్యటనలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవా ల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు..ఇదే సమావేశంలో ఓటర్ జాబితా పైనా అధికారులకు పలు సూచనలు చేసే అవకాశం ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రానికి వస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల అధికారులు కూడా అన్ని వివరాలు సిద్ధం చేస్తున్నారు.మొత్తంగా ఈసీ పర్యటనతో ఎన్నికల ప్రక్రియకు మొదటి అడుగు పడనుంది.సాధారణ ఎన్నికల షెడ్యూల్ 20 రోజులు ముందుగానే రావచ్చని సీఎం జగన్ చేసిన ప్రకటన తో ఇప్పటికే రాజకీయంగా వాతావరణం హీటెక్కింది.. ఇక ఈసీ టీమ్ కూడా రాష్ట్రానికి వస్తుండటంతో అందరిలో ఉత్కంఠ మొదలైంది.. ఎన్నికల షెడ్యూల్ కి సంబంధించి కేంద్ర ఎన్నికల ప్రతినిధుల బృందం నుంచి ఏవైనా సంకేతాలు వస్తాయా అనే ఉత్కంఠ మొదలైంది.మొత్తనికి వచ్చే వారం నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల హీట్ పెరగనుంది.



**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ పబ్బుల్లో పోలీసులు ఆదివారం అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. సుమారు 17 కు పైగా పబ్ లో అకస్మిక సోదాలు చేసారు. సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి డ్రగ్స్ అనుమానస్పద వస్తువులు లభించలేదు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తనిఖీలు చేస్తున్నాం. విష్యత్ లో కూడా తనిఖీలు చేస్తామని పోలీసులు వెల్లడించారు. స్నిపర్ డాగ్ లను తీసుకువెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నాం. పబ్ లో డ్రగ్స్ , గంజాయి అమ్మకాలపై దృష్టి సారించాం. మొదటిసారి స్నిపర్ డాగులను క్లూస్ టీమ్ వెంటబెట్టుకొని సోదాలు నిర్వహిస్తున్నాం. డ్రగ్స్ అమ్మకాలు జరిపినా వాడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## 3 రాష్ట్రాల్లో మోడీ మార్క్ సోషల్ ఇంజనీరింగ్

**యదార్థవాది, న్యూఢిల్లీ, 18 డిసెంబర్ :** దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా బిజెపి అడుగులు వేస్తోంది. రాష్ట్రాల్లో సామాజిక సమీకరణలకు పెద్దపీట వేస్తూ పార్టీ బాధ్యతలను అప్పగిస్తోంది. గెలుపొందిన రాష్ట్రాల్లో సైతం అదే ఫార్ములాను అనుసరిస్తూ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తోంది. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలు సాధించింది. చత్తీస్గడ్, రాజస్థాన్ మధ్యప్రద మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కొత్త ముఖాలను సీఎంలుగా ఎంపిక చేసింది.

ఎక్కడికక్కడే సామాజిక సమీకరణలకు పెద్దపీట వేస్తూ ఎంపిక కొనసాగింది. చత్తీస్గడ్ లో వ్యూహాత్మకంగా గిరిజన నేతను, మధ్యప్రదేశ్ లో ఓబీసీ నేతను, రాజస్థాన్లో బ్రాహ్మణ వర్గానికి చెందిన నేతను సీఎం పీఠం అప్పగించింది. ఈ మూడు రాష్ట్రాల్లో డిప్యూటీ సీఎం పదవులను సైతం మెజారిటీ సామాజిక వర్గాలకు అప్పగించడం విశేషం. దీంతో వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఈ ఎంపికలు అక్కరకు వస్తాయని కాషాయ దళం బలంగా భావిస్తోంది. అయితే సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడిని కూడా పక్కన పెట్టి బిజెపి ఎంపికలు చేయడం విశేషం.

చత్తీస్గడ్ ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ సాయ్ ను ఎంపిక చేశారు. ఈయన గిరిజన వర్గానికి చెందినవారు. రాష్ట్ర జనాభాలో 30% కన్నా ఎక్కువగా గిరిజనులు ఉంటారు. దీంతో ఆ వర్గానికి చెందిన విష్ణు ఎంపిక చేయడం విశేషం. అయితే సీఎం పదవిని ఆశించిన మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ కు అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు అప్పగించారు.

మధ్యప్రదేశ్ సీఎం గా ఓబీసీ నేత మోహన్ యాదవ్ ఎంపిక అనూహ్యం. ఈ పేరు వెలువడగానే అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక్కడ యాదవుల జనాభా ఆరు శాతం మాత్రమే. ఉత్తరప్రదేశ్, బీహార్లో తమ ప్రత్యర్థి పార్టీలను దృష్టిలో పెట్టుకుని బిజెపి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. యూపీలో అఖిలేష్ యాదవ్, బీహార్లో లాలూ ప్రసాద్ యాదవ్ కంటే.. యాదవులకు దేశవ్యాప్తంగా బిజెపి ప్రాధాన్యం ఇస్తోందని సంకేతాలు పంపించినట్లు అయ్యింది.

రాజస్థాన్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన భజన్ లాల్ శర్మను ఎంపిక చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాజ కుటుంబాల నుంచి ఒత్తిడి ఉన్న అగ్రవర్ణాలకు పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఈ పదవి కట్టబెట్టారు. అయితే ఎక్కడికక్కడే సీనియర్లను నియంత్రిస్తూ.. వారితో సమన్వయం చేసుకుంటూ.. వారి ప్రతిపాదనతోనే ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం ఒక్క భారతీయ జనతా పార్టీకే చెల్లింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కాషాయ దళం పక్కా వ్యూహంతో అడుగులు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## లాలగూడ లో మహిళ పై సామూహిక అత్యాచారం

**యదార్థవాది, హైదరాబాద్, 18 డిసెంబర్ :** ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన..లాలపెట్ ప్రశాంత్ నగర్ వాసి ఏసు(32) మెకానిక్. ఈనెల 7న అర్ధరాత్రి అతను బైక్ పై తార్నాక నుంచి ప్రశాంత్ నగర్ వెళ్తుండగా బస్ కోసం వెయిట్ చేస్తున్న మహిళను లాలాపేటలో దింపుతానని నమ్మించి బైక్ ఎక్కించుకున్నాడు. ఆమెను ప్రశాంత్ నగర్ రైల్వేక్వార్టర్స్ వద్ద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బెదిరించి అతని ఫ్రెండ్స్ మధుయాదవ్ (31), ప్రశాంత్ (20), తరుణ్ (20), రోహిత్(19)తో కలిసి అత్యాచారం చేశాడు. లాలగూడ పోలీసులు నిందితులను ఆదివారం అరెస్ట్ చేసి రిమండ్ కు తరలించారు.

## మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి..
### ఏడు మంది యువకులకు తీవ్ర గాయాలు
### కారు చౌటుప్పల్ ఎమ్మార్వో దిగా గుర్తింపు

**యదార్థవాది, రంగారెడ్డి, 18 డిసెంబర్ :** చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కమాన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం కు గురైన కార్ చౌటుప్పల్ ఎం ఆర్ ఓ హరికృష్ణ పేరుతో ఉన్నట్లు సమాచారం. ఎల్బీనగర్ - ఉప్పల్ రోడ్ లో వేగంగా దూసుకుపోతున్న కారు రాజీవ్ గాంధీ నగర్ కమాన్ ను డి కొట్టడం తో కార్ లో ఉన్న 7 యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గుర్తుతెలియని ఒక పాదాచారి చనిపోయారు. చౌటుప్పల్ ఎంఆర్ఓ కుమారుడు సాయి కార్తీక్ తన తండ్రి కారు ను తీసుకుని తన స్నేహితులతో కలిసి ఓ బర్త్ డే పార్టీకి వెళ్లగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో కారు ను సాయి కార్తీక్ డ్రైవ్ చేస్తున్నారని సమాచారం. ప్రమాదం లో గాయపడిన ఏడుగురిలో నలుగురు యువకులను గాంధీ ఆస్పత్రి కి తరలించి,సాయి కార్తీక్ తో పాటు మరో ఇద్దరు యువకులని కొత్త పేట ఓమ్ని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం తీవ్ర స్థాయిలో జరగడం తో కార్ పూర్తిగా ధ్వంసమైంది.

# సెల్ఫీ క్లిక్ తో పిచ్చెక్కిస్తున్న నేహా సిస్టర్



రామ్ చరణ్ హీరోగా నటించిన చిరుత సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. రామ్ చరణ్ హీరోగా నటించిన చిరుత సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. సినిమాల్లో పెద్దగా రాణించకున్నా కూడా సోషల్ మీడియాలో ఆమె అందాల ఆరబోత ఫోటోలు మరియు వీడియోలు వైరల్ అవుతూనే ఉంటాయి. నేహా శర్మ కు ఏమాత్రం తగ్గకుండా ఆమె సోదరి ఐషా శర్మ కూడా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ పాపులారిటీని దక్కించుకుంది. ఇప్పటి వరకు ఐషా చేసింది ఒకే సినిమా అయినా కూడా సోషల్ మీడియా ద్వారా చాలా సినిమాలు చేసిన ముద్దుగుమ్మల రేంజ్ లో క్రేజ్ ని దక్కించుకుంది. సినిమాలతోనే కాకుండా ఇలా అందమైన ఫోటోలతో కూడా పాపులారిటీని సొంతం చేసుకోవచ్చు అని ఐషా నిరూపించింది.

తాజాగా మరోసారి తన అందంతో కట్టి పడేసినంత పని చేసింది. సెల్ఫీ క్లిక్ తో తన అందాన్ని బంధించిన ఐషా ఆ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా కుర్రకారు కి మతిపోయినంత పనైంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఐషా ఇంత అందంగా ఉండి, సోషల్ మీడియా ద్వారా ఇంతగా పాపులారిటీ సొంతం చేసుకున్న కూడా పాపం సినిమా ల్లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా హిందీతో పాటు మన సౌత్ లో కూడా ఐషాకి ఆఫర్లు రావాలని ఆమె ఫాలోవర్స్ మరియు ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# అవమానాన్ని సైతం అంత గొప్పగా ? గ్రేట్ శ్రుతి!



శ్రుతిహాసన్ ఏ విషయాన్ని అయినా ఓపెన్ మైండ్ తో మాట్లాడుతుంటుంది. దాపరికాలనేవి అమ్మడి దగ్గర అస్సలుండవు. శ్రుతిహాసన్ ఏ విషయాన్ని అయినా ఓపెన్ మైండ్ తో మాట్లాడుతుంటుంది. దాపరికాలనేవి అమ్మడి దగ్గర అస్సలుండవు. వ్యక్తిగత విషయాల్ని సైతం అంతే ఓపెన్ గా షేర్ చేసుకుంటుంది. మనసులో బరువును మాటల రూపంలో బయటకు తెచ్చినప్పుడే ఆ బరువు తగ్గుతుందని నమ్మే నటి. అందుకే బోయ్ ఫ్రెండ్స్ నుంచి ఇంటి వ్యవహారాలు అన్నింటిని ఎంతో ఓపెన్ గా చెబుతుంది. ఈ క్రమంలోనే అమ్మడు తనకున్న కొన్ని వ్యసనాల గురించి అంతే ఓపెన్ గా చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. గతంలో మద్యానికి బానిసైన అలవాటు ఉండేదని... ఇప్పుడు మద్యం మానేసనని..దాదాపు ఎనిమిదేళ్లగా ఆల్కాహాల్ కి దూరంగా ఉంటున్నట్లు చెప్పుకొచ్చింది. తాగడంలో ఎలాంటి ఆనందం లేదన్న విషయాన్ని చాలా సంవత్సరాలు గుర్తించినట్లు తెలిపింది. పార్టీలకు మందుకు దూరమైనందుకు ఎలాంటి బాధ లేదు. %ూశ్రీంశీ =ఝు౬% - ప్రభాస్ తో సలార్ సవాళ్ళు.. అంతకుమించి ఇప్పుడు ఎలాంటి హ్యాంగోవర్స్ లేవు. జీవితం చాలా ప్రశాంతంగా సాగిపోతుంది. తాగడం మానేసిన తర్వాత పార్టీలు, ఫ్రెండ్సను అవైయిడ్ చేయడం చాలా కష్టంగా మారిందంది. అలాగే తాగడం అలవాటు ఉన్నా తానేప్పుడూ డ్రగ్స్ జోలికి మాత్రం వెళ్లలేదని శృతిహాసన్ చెప్పుకొచ్చింది. అయితే ఈ వ్యాఖ్యలతో శ్రుతి హాసన్ ట్రోలింగ్ బారిన పడింది. అమ్మడిని ఇష్టాను సారం ట్రోల్ చేయడం ప్రారంభించారు. శ్రుతిహాసన్ ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మాట్లాడటం..అవమానించడం వంటివి చోటు చేసుకున్నాయి. దీంతో శృతిహాసన్ మరోసారి సోషల్ మీడియాలోకి వచ్చింది. తనపై వచ్చిన ట్రోలింగ్ గురించి ఎంతో సమయమనంతో స్పందించింది. నన్ను అవమానరిచే ఏ కథనాలు ఫలించవు. దేవుడు దయగలవాడు. జీవితం చాలా మంచిది. ప్రతీ రిలీజ్ కి ముందు ఓ నెగిటివ్ వచ్చినా దాన్ని ఎవరూ మార్చలేరు. సర్ బై. మీ ప్రయత్నాలు మీరు చేయండి అంటూ సింపుల్ గా పోస్ట్ చేసి వెళ్లిపోయింది. శ్రుతి హాసన్ నటించిన పాన్ ఇండియా చిత్రం సలార్ ఈ నెల 22న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే.

# ఖుషీ దెబ్బకు కాస్మో కవర్ చినిగిందిగా



సూటిగా కళ్లలోకి చూడకండి! కాస్మిక్ రేస్ దూసుకెళతాయి.. ఆపై బర్న్ అవుతారు! అనవసర ఇబ్బందులు ఎదుర్కోవాలి. సూటిగా కళ్లలోకి చూడకండి! కాస్మిక్ రేస్ దూసుకెళతాయి.. ఆపై బర్న్ అవుతారు! అనవసర ఇబ్బందులు ఎదుర్కోవాలి. ఇది అబ్బాయిలకు స్టాట్యుటరీ వార్నింగ్. కపూర్ గాళ్ కళ్లలోని చురుకైన కాస్మిక్ రేస్.. మత్తైన జిగిబిగి అందాలు బోయ్స్ ని చిత్తు చేస్తాయి. చూస్తుండగానే అక్క జాన్వీకపూర్ కే పోటీకొస్తోంది ఖుషీ కపూర్. ఇన్నాళ్లు జాన్వీ గురించి మాట్లాడిన వారంతా ఇప్పుడు ఖుషీ గురించి మాట్లాడాల్సి వస్తోంది. గ్లామర్ వరల్డ్ ని షేక్ చేయడానికి ఇటీవలే ది ఆర్చీస్ తో తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ చకచకా వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది.

ఇక పబ్లిక్ ఈవెంట్లలో హెడ్ టర్నర్ గా నిలిచే ఖుషీ కపూర్ ఇప్పుడు పాపులర్ మ్యాగజైన్ కాస్మోపాలిటన్ కవర్ పేజీపై గుబులు రేపింది. తన ఎత్తుకు తగ్గట్టుగా సీక్విన్ కార్సెట్ టాప్‌లో ఈ బ్యూటీ ఆకర్షణీయంగా కనిపించింది. పాక్షికంగా అందాలను ఎలివేట్ చేసే మెస్సీ(జల్లెడ) దుస్తుల్లో మైండ్ బ్లాక్ చేసింది ఖుషీ. ఈ లుక్ మడోన్నా, ఏంజెలినా లాంటి దస్కీ అందాలకు తక్కువేమీ కాదు! అంటూ ఇప్పుడు అబ్బాయిలు కామెంట్ చేస్తున్నారు.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఖుషీ నటించిన తొలి వెబ్ చిత్రం ది ఆర్చీస్ ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఈ చిత్రంలో బెట్టీ పాత్రకు మంచి సమీక్షలను అందుకుంది. సుహానా ఖాన్ - అగస్త్య నందా లాంటి నటవారసులతో కలిసి ఖుషీ స్క్రీన్ స్పేస్‌ను షేర్ చేస్కుంది. ఇటీవల ఓ కార్యక్రమంలో ఖుషీ అక్క జాన్వీ కపూర్ నెట్‌ఫ్లిక్స్ చిత్రంపై తన ఆలోచనలను షేర్ చేస్కుంది. ఖుషీని ప్రశంసిస్తూనే తనవంతుగా కొన్ని సలహాలు ఇచ్చింది.

ది ఆర్చీస్ వీక్షించాక సోదరి జాన్వీ కపూర్ ఖుషీపై ప్రశంసలు కురిపించింది. ఖుషి నిజాయితీగా చాలా అద్భుతంగా చేసింది. నేను తనతో మాట్లాడేప్పుడు పోటీకి సిద్ధంగా ఉండమని.. అయితే ఆ ప్రక్రియలో తనను తాను మరచిపోవద్దని చెప్పాను. ఎవరైనా మీ గురించి చెడుగా చెప్పినప్పుడు, ఆ వ్యక్తిని నమ్మడం సులువు. సరైనది చెప్పే వ్యక్తిని నమ్మడానికి చాలా ఆత్మవిశ్వాసం అవసరం. నేను నా సోదరి కొన్నిసార్లు మాలో మేం చాలా ప్రశ్నించుకుంటాము. నిన్ను నువ్వు కోల్పోకు.. చాలా నిజాయితీగా ఉన్నందున బెంగపడకు అని చెబుతాను. ది ఆర్చీస్ లో ఖుషీ నటన చాలా హత్తుకుంది. అందులో చాలా అమాయకత్వం ఉంది. అది తప్ప ఇంకేమీ చూపించడానికి ప్రయత్నించలేదు. కెమెరా ముందు ఇది నిజం కావడం చాలా కష్టం అని జాన్వీ తెలిపింది.

తాను ప్రతిరోజూ ఖుషీకి సలహాలు ఇస్తుంటానని, ఈపాటికి తన మాటలు విని విసిగిపోయి ఉండవచ్చునని జాన్వీ అంది. నా సోదరి నాకంటే తెలివిగలదని కూడా నేను భావిస్తున్నాను. నేను తెరంగేట్రం చేసినప్పుడు ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంది. తల లేని కోడిలా మారాను. నా తల్లి (శ్రీదేవి) నుండి నేను వెతికిన ధ్రువీకరణ నాకు రాలేదు. కనీసం ప్రేక్షకుల నుండి దాని కోసం వెతకడం ప్రారంభించాను. నాపై నేను చాలా ఒత్తిడి తెచ్చాను. ఇది వాణిజ్యపరంగా విజయం సాధించిన ధడక్ చిత్రంతో కొన్ని సాధ్యమయ్యాయి. కానీ సోషల్ మీడియా కబుర్లు నాపై చాలా ఉన్నాయి. తరువాతి ఐదేళ్లలో నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది అభద్రతాభావం నుండి పుట్టిన నిర్ణయం. మెల్లగా, నేను నా తల్లి కూతురిననే చర్చ నుండి తప్పించుకోవడం ప్రారంభించాను అని జాన్వీ తెలిపింది. ఖుషీ కపూర్ తదుపరి బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్ డెబ్యూ చిత్రంలో కథానాయికగా నటించనుంది.

# ఆ కారణంగా షూటింగ్ కి దూరంగా శ్రీలీల..!



శ్రీలీల మెడిసిన్ చదువుతున్న విషయం తెల్సిందే. ప్రతి ఏడాది ఎంత బిజీగా ఉన్నా కూడా ఆ పరీక్షలకు శ్రీలీల హాజరు అవుతూనే ఉంది. టాలీవుడ్ లో ప్రస్తుతం టాప్ హ్యాపెనింగ్ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తుకు వచ్చే పేర్లలో శ్రీలీల పేరు ముందు ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య అంతా ఇంతా కాదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన శ్రీలీల ధమాకా తో హిట్ కొట్టి ఇటీవల భగవంత్ కేసరి తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. రోజుకు రెండు షిఫ్ట్ లు షూటింగ్ కు శ్రీలీల హాజరు అవుతుందనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. అంతగా బిజీగా ఉన్న శ్రీలీల వారం నుంచి పది రోజుల పాటు షూటింగ్స్ కి పూర్తిగా దూరంగా ఉండబోతుంది. ఆమె ఈ వారం పది రోజుల పాటు కనీసం మీడియా కి కూడా కనిపించబోదు అంటూ ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.

శ్రీలీల మెడిసిన్ చదువుతున్న విషయం తెల్సిందే. ప్రతి ఏడాది ఎంత బిజీగా ఉన్నా కూడా ఆ పరీక్షలకు శ్రీలీల హాజరు అవుతూనే ఉంది. ఇప్పుడు కూడా షూటింగ్స్ కి బ్రేక్ చెప్పి ఎంబీబీఎస్ పరీక్షలు రాస్తున్నట్లుగా తెలుస్తోంది. షూటింగ్ బ్రేక్ సమయంలో చదువుతూ కనిపించే శ్రీలీల కొత్త ఏడాది లో మళ్లీ షూటింగ్స్ కు ఎప్పటిలాగే హాజరు అవ్వబోతుందట. హీరోయిన్ గా స్టార్ డమ్ దక్కినా కూడా తనకు మెడిసిన్ పై ఉన్న మక్కువతో వదిలి పెట్టకుండా పరీక్షలు రాస్తూ, కష్టపడి చదువుతున్న శ్రీలీలను నెటిజన్స్ మరియు ఆమె అభిమానులు చదువుల తల్లి అంటున్నారు. హీరోయిన్ గా మంచి పేరు వచ్చినా కూడా డాక్టర్ అవ్వాలి అన్నది తన కోరిక అంటూ శ్రీలీల ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడ్డా కూడా శ్రీలీలకు కొత్త ఆఫర్లు దక్కుతూనే ఉన్నాయి. ఆది కేశవ మరియు స్కంద సినిమాలు కూడా హిట్ అయ్యి ఉంటే ఈ అమ్మడు టాలీవుడ్ లో మరింత బిజీగా మారి ఉండేది. అత్యధిక పారితోషికం తీసుకుంటూ ఫుల్ బిజీగా ఉన్న శ్రీలీల ముందు ముందు అయినా ధమాకా వంటి విజయాలను సొంతం చేసుకుంటుందేమో చూడాలి.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.